## ఎస్సి,ఎస్టిలకు బ్యాంకు ద్వారా సబ్సిడి రుణాలు ఇవ్వకపోవడం అన్యాయం




**బుచ్చి మార్చి 28 ప్రభాతవార్త :** దళిత సంఘర్షణ సమితి, మలమహానాడు, బహుజనసేవా సమితి ఆద్వర్యంలో ఎస్సి,ఎస్టిలకు బ్యాంకు ల ద్వారా సబ్సిడి రుణాలు ఇవ్వకపోవడం అన్యాయం అని బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అద్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు, ఇతర కులాల వారి సబ్సిడి రుణాలు ఇంటర్వ్యూలు లేకుండా బిసి కార్పోరేషన్ల ద్వారా మాత్రమే అన్ని కులాల వారికి ఇచ్చారు. కాని నిరుపేదలైన దళిత గిరిజనులకు బ్యాంకుల ద్వారా ఇచ్చే సబ్సిడి రుణాలను నిలిపివేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సి,ఎస్టిలకు కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 870 కోట్లు ఇస్తే మా డబ్బులు మాకు ఇవ్వకుండా ధనవంతులకు కేటాయించడం ఎంత వరకు సమంజిసమని వారు ప్రశ్నించారు. పి-4 పథకాన్ని ఎస్సి,ఎస్టిలకు వర్తింప చేకుండా రాజ్యాంగ బద్ధంగా వచ్చే డబ్బులను పేదలకు సబ్సిడి రుణాల పేరిట ఇవ్వాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఎస్సి,ఎస్టిలకు సబ్సిడీ రుణాలు కార్పోరేషన్ ద్వారా మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోదళిత సంఘర్షణ సమితి, మలమహానాడు, బహుజనసేవా నాయకులు జడ్డావాసు, మాల మహానాడు ఉపాధ్యాక్షులు లాలం పెంచలయ్య, బిళ్ళ మస్తానయ్య, కాకి శీనయ్య, తిరపతయ్య, ఎం రమణయ్య, బి.వేమయ్య, తదితరులు పాల్గోన్నారు.

## పోతిరెడ్డిపాలెంలో టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టూరిజం మేనేజర్ సునీల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పోతిరెడ్డిపాలెం ప్రాంతంలో బోట్ షికార్, హోటల్, పార్క్ తదితర వాటి ఏర్పాట్లపై పరిశీలిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ దత్తత నాయకుడు తిరుమూరు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పెన్నానది పరివాహక ప్రాంతంలో టూరిజం శాఖ ద్వారా బోట్ షికార్ ఏర్పాటు, తదితర వా టి ఏర్పాట్లకై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ ప్రాం తంలో టూరిజం శాఖకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో టూరిజంలో ఘననీ యమై న అభివృద్ధి కూఆ సాధిస్తుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ మేనేజర్ సాయికిరణ్, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏపీఐఐసీసీకి అప్పగించరాదు



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** కోవూరు సహకార పంచధార కర్మాగారాన్ని తిరిగి ప్రారంభిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం చివరకు కొత్త పరిశ్రమల కోసం ఫ్యాక్టరీ విలువైన భూములను కేటాయిస్తామనడం రైతులను కార్మికులను మోసం చేయడమే అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పీవీ ప్రసాద్ అన్నారు. కోవూరులోని కామ్రేడ్ సీతాపోలయ్య కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదే నియోజకవర్గంలో కొడవలూరు మండలం రాచర్లపాడు వద్ద వేలాది ఎకరాలు భూములు ఉన్నా ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజాప్రతినిధులు కమిషన్ల కోసమే కొత్త నాటకం తెర మీదకు తెచ్చిరన్నారు. ఈ ఫ్యాక్టరీకి 15 మండలాల్లో 5840 మంది షేర్ హోల్డర్ల హక్కు ఉందన్నారు. ఒకవైపు వరి పంటకు ప్రత్యామ్నాయ పంటగా చెరుకును పండించేందుకు రైతులు సిద్దంగా ఉన్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ ప్రాంతంలో షుగర్ ఫ్యాక్టరీ తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ప్రబుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో నేతలు ఎం. గురునాథం, జి. శ్రీనివాసులు, జి దయాకర్, పి. శ్రీరాములు, జి. శేషయ్య, ఎస్కే బాబు, పెద్దబ్బయ్య , అఫ్రోజ్, అహ్మద్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## పెట్రోల్ బంక్ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో పడుగుపాడు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంక్ పనులను శుక్రవారం సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేపట్టే ఈ పనులు మరింత వేగవంతం కావాలన్నారు. ముఖ్యంగా నిర్మాణ పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సధ్యమైనంత త్వరగా చేపట్టిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

**సొసైటీ మహాజన సభ నేడు** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘం కార్యాలయ ప్రాంగణంలో శనివారం సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కెజ సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశం సందర్భంగా రెడ్‌క్రాస్ వారి సహకారంతో సుభాష్ సేవా సంఘం చొరవతో రక్తదాన శిబిరం కూడా నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, యువత పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రీ స్కూల్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ స్కూల్ కార్యక్రమాలను తప్పక నిర్వహిచేలా సంబంధిత కేంద్రాల కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో శుక్రవారం కోవూరు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పనిసరిగా కేంద్రాల్లో అమలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 10వ తేదీలోగా చిన్నారుల బరువు ఎత్తులను ఖచ్చితంగా తూచి యాప్‌లో నమోదు చేయాలన్నరు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా రిజిస్టర్ నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## వైసిపిపార్టి రాష్ట్ర ఎస్సిసెల్ విభాగం సంయుక్త కార్యదర్శి "కుందుర్తి"



**కావలి, మార్చి28 ప్రభాతవార్త :** వైసిపిపార్టి రాష్ట్ర ఎస్సి సెల్ విభాగం సంయుక్త కార్యదర్శిగా మాజీ మాలమహానాడు రాష్ట్రనేత కుందుర్తి శ్రీనివాసులును ఆ పార్టీ కేంద్రకార్యాలయం శుక్రవారం ప్రకటించింది. కావలి పట్టణానికి చెందిన కుందుర్తిని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సిఫారసు మేరకు ఆయనను ఎంపిక చేశారు. ప్రతాప్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## జీవనోపాధుల ప్రణాళికలపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** రుణ అవసరాల అంచనా జీవనోపాధుల ప్రణాళిక ద్వారా సెల్ఫ్ ఎల్ గ్రూపులోని సభ్యులకు ఫైనాన్స్, తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించడం జరుగుతుందని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జీవనోపాధుల ప్రణాలిక తయారు చేసేందుకు మొబైల్ యాప్‌పై శిక్షణ అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పొదుపు గ్రూపుల్లో ఉత్సాహంగా ఉన్న సభ్యులను గుర్తించి వారికి ఈ మొబైల్ ఆపరేషన్లపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం వారు ప్రతి గ్రూపు సభ్యురాలి యొక్క వివరాలను యాప్‌లో పొందు పరచాలన్నారు. దీనికి సంబంధించి వారికి రూ. 5 చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమం ఏప్రిల్ 7వ తేది లోగా ప్రణాళిక బద్దంగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సర్వే యాప్‌లో ప్రతి సభ్యురాలుకు సంబంధించి పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. బ్యాంకు ద్వారా రుణం ఎంత తీసుకున్నారు.. ఇప్పటివరకు ఎంత కట్టారు.. ఇంకా ఎంత అప్పు నిల్వ ఉంది రానున్న 2025-26 సంవత్సరంలో రుణ అవసరాల అంచనా ప్రణాళిక కూడా ఈ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సీసీలు చైతన్యబాబు, రాజశేఖర్, రాము, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## క్రీడల పట్ల కూడా విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే అవి వారికి ఎంతగానో మేలు చేస్తాయనికోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 2025 వార్షిక క్రీడోత్సవాన్ని విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుడ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు. వీటి వలన ఏకాగ్రత పెరిగి మెదడు మరింత చురుకుదనాన్ని పెంపొదిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి కనీసం రోజుకు అరగంట పాటు సమయాన్ని క్రీడల పట్ల దృష్టి పెట్టాలన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి తప్పనిసరిగా ఉండాలన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులైన విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు



క్రీడలకు కూడా సమాన ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే బహుముఖ వ్యక్తి వికాసం సాధ్యమవుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి అనంతరం .క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్‌ను స్వీకరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## పలు గ్రామాల్లో అభివృద్ధి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు శ్రీకారం ఎమ్మెల్యే



**దగదర్తి, మార్చి28, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి ప్రారంభోత్సవాల కార్యక్రమానికి మ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. దగదర్తి మండలం కాట్రాయపాడు గ్రామంలో రూ.24 లక్షల విలువ గల సిమెంటు రోడ్డు శంకుస్థాన చేశారు. కాట్రాయపాడు మండ లం నాయకులు సుధాకర్ నాయుడు ఆద్వర్యంలో టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు కావలి కాలువ బ్రిడ్జి నుంచి బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. తదనంతరం బాడుగుడిపాడు గ్రామపం చాయతీలో 11 లక్షల 20 వేలు రూపాయలతో సిమెంటు రోడ్డు, 40 లక్షల రూపాయలతో సచివాలయం బిల్డింగ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బాడుగుడిపాడు గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే తర్వాత మనుబోలుపాడు గ్రామానికి పోయి గ్రామంలో 24 లక్షల 50 వేల రూపాయల సిమెంటు రోడ్డు, మారెళ్ళపాడు గ్రామంలో పది లక్షలు, దుండిగం గ్రామంలో రూ.20లక్షలు, ఐతంపాడు గ్రామంలో రూ.5లక్షలు, ఐతంపాడు గ్రామంలోని కొత్తూరులో రూ.13లక్షలు, రంగసముద్రం గ్రామంలో రూ.15లక్షలు, చెన్నూరు సిద్దారెడ్డి గ్రామంలో రూ.13లక్షలు, తిమ్మారెడ్డి గ్రామంలో రూ.32 లక్షలు, చెన్నూరు, కట్టుబడిపాలెంలో రూ.13లక్షలతో సిమెంటు రోడ్ల శంకుస్థాపన చేశారు. చెన్నూరు, కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీ ఆఫీసును ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే అంతే కాకుండా చిన్నూరు గ్రామ పంచాయతీలోని చెరువు కొలనుగా సుందరీకరణ చేయుటకు దానికి కోటి 75 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసి ఎమ్మెల్యేకు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, కాలువ పనులు త్వరగా పూర్తి చేస్తామని దగదర్తి మండలం డెల్టా ప్రాంతంగా రూపుదిద్దుతానని ప్రతి సంవత్సరం రెండు కార్లు పండేలా చేస్తానని, ప్రజలకు మంచి చేయడం కోసం ఎంత దూరమైన పోతానని మీకు ఏ అవసరం వచ్చినా నేరుగా నా దగ్గరికి వచ్చి అడగవచ్చని, అండగా ఉంటానని మీ గ్రామంలో నాయకులను అడిగి పనులు చేయించుకోండని తెలిపారు. మండల ప్రజలు మాట్లాడుతూ మండలం కొరకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే ఇంత మంచి పనులు చేయలదేని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జలదంకి శ్రీహరి నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు దారులు ఈ కెవైసి చేపించుకోవాలి



**చేజర్ల మార్చి 28 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని తెల్లరేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులు ప్రతి ఒక్కరు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని తహసి ల్దారు బి.మురళీ తెలిపారు.ఈ సందర్భ ంగా స్థానిక తహసిల్దారు వారి కార్యాల యంలో సమావేశ మందిరంలో రేషన్ డీలర్లతో శుక్రవారం తాహ సిల్దారు సమావేశం నిర్వహిం చారు. తహ సిల్దారు మాట్లాడుతు రేషన్‌కార్డు కుటుం బసభ్యులందరు ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు. ఆదార్‌కార్డు తీసుకొని స్దానిక రేషన్ డీలర్ గ్రామ రెవిన్యూ అధికారిని కలిసి ఈకెవైసి చేయించుకోవాలని సూచించారు.ఈనెల 31 వ తేది లోపు చేయించుకోవాలని వారు కోరారు.

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**నెల్లూరు, కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త :** ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ , డీటీ అశోక్ వర్ధన్, టిడిపి, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, బాల సుధాకర్, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ వైద్యసేవలు బంద్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు చికిత్సలు అందించినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెడుతున్న దృష్ట్యా వచ్చే నెల(ఏప్రిల్) 7వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ ఎంపానెల్ కలిగిన ప్రైవేటు, కార్పొరేట్ నెట్ వర్క్ ఉన్న ఆసుపత్రిలలో వైద్యసేవలు బంద్ చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశా) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, అరవింద్ కిడ్నీ అస్పత్రి అధినేత డాక్టర్ ఎస్ఎల్ నారాయణరావు తెలిపారు. ఈమేరకు ఆసంఘానికి చెందిన నాయకులు శుక్రవారం కలెక్టరేట్ కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో పరిపాలనాధికారి విజయకుమారికి వినతి పత్రం అందచేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినతి పత్రం నకలును కలెక్టరేట్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ కింద సుమారు రూ 3,500 కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. నిధులు ప్రభుత్వం విడుదల చేయనందువల్ల హాస్పిటల్స్ నిర్వహణ అత్యంత భారంగా మారిందన్నారు. పలితంగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించలేక పోతున్నామన్నారు. అంతిమంగా ప్రజలు ఇబ్బంది పదుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి. తక్షణమే మొత్తం పెండింగ్ బకాయిలు విడువల చేయాలని కోరారు. లేదంటే ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా అందించే అన్ని రకాల వైద్యసేవలను నిలిపేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సుధీర్ కుమార్‌ని ఆయన కార్యాలయంలో కలిసి వైద్యసేవలు బంద్ గురించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ మురళీశంకర్ రెడ్డి, డాక్టర్ హజరత్ కుమార్, వాల్టర్ భాస్కర్, డాక్టర్ జీఎల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అరవ కుమారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28,ప్రభాతవార్త :** ఎన్జీవో హోం నందు అరవ కుమారి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామతీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జిల్లా అధికారులు ఉద్యోగులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంను ఉద్దేశించి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 30.06.2025న సర్వీస్‌లో చేరి మొదటిగా గవర్నమెంట్ హాస్పిటల్ ఆత్మకూరు, సామాజిక ఆరోగ్య కేంద్రం కోవూరు, యల్లాయపాలెం ఇనమడుగు తుళ్లూరు ఇసుకపల్లి అల్లిపురం రామతీర్థం తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 41 సంవత్సరాలుగా విశేష సేవలు అందించి మార్చి నెలలో రిటైర్డ్ అవుతూ తన పరిధిలో సేవలందిస్తున్న ఉద్యోగులను కన్నబిడ్డలు లాగా కాపాడుకుంటూ మంచిగా విధులు నిర్వహించే విధంగా వ్యవహరిస్తూ జిల్లా రాష్ట్ర స్థాయిలో అవార్డులు, అధికారుల మన్ననలు పొందడం చాలా గొప్ప విషయం అని అరవ కుమారి సేవలు అభినందనీయమని అన్నారు,. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మహిళా నాయకులు ప్రపుల్ల, జయ శ్రీ, సుశీల, రాజసులోచన, భవాని, వారజ, అరుణ, హెలెన్ దోరతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరులో మార్పు రాలేదు : మిడతల రమేష్ ఆవేదన



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త :** హౌసింగ్ అధికారులు తీరు మార్చుకోవాలి. గత ప్రభుత్వంలో పాలకుల మాటలు విని బిజెపికి చెందిన హౌసింగ్ కాంట్రాక్టర్ను తీవ్రంగా వేధించి 4 కోట్ల మేర నష్టపరిచారు. ప్రభుత్వం మారిన అధికారుల తీరులో మార్పు రాలేదని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ సిఐడి విజిలెన్స్ ఎంక్వయిరీ లో 108 కోట్లు అవినీతి జరిగిందని అధికారులు పాక్షికంగా తేల్చారు. మూలల్లో దర్యాప్తు చేస్తే జిల్లాలో అవినీతి 600 కోట్లకు పైగా ఉంటుంది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ మరో మారు విచారణకు ఆదేశించి ఉన్నారు. అయినప్పటికీ హౌసింగ్ అధికారులు తమను ప్రస్తుత పాలకులు అధికార పార్టీ యంత్రాంగం కాపాడుతుందని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. బిజెపికి చెందిన ఒక కాంట్రాక్టర్కు నెల్లూరు సిటీ పరిధిలో గత మూడు సంవత్సరాలు 2022 నుండి కోటి 70 లక్షలకు పైగా చేసిన పనికి ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లో ఉండిపోయాయి. ఆ డబ్బులను కార్పొరేటర్లుగా ఉన్న కొంతమంది ఆ డబ్బులను వసూలు చేసుకున్నారు. బిజెపి కాంట్రాక్టర్ నిర్మించిన గృహాలను వారే నిర్మించినట్లు బిల్లులను అధికారులు కాంట్రాక్టర్లు కలిసి స్వాహా చేశారు. కూటమి ప్రభుత్వంలో బిజెపి కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని మొదట్లో ఆశ ఉండేది. అధికార పార్టీ ఏకపక్ష ధోరణి వల్ల హౌసింగ్ శాఖలో న్యాయం జరగకపోగా అన్యాయమై ఎక్కువగా జరుగుతుంది. హౌసింగ్ అధికారులు పోలీస్ కేసులు పెట్టి బిజెపి కాంట్రాక్టర్‌ను ఆర్థికంగా కోలుకోలేని విధంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఇబ్బంది పెడితే ఇక చూస్తూ ఊరుకునేది లేదు.

## ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 28, ప్రభాతవార్త :** శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి జె ఉదయభాస్కరరావు సంబంధిత అధికారులకు సూచించారు.శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో ఉగాది వేడుకల నిర్వహణకు వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 30 ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తామన్నారు. పంచాంగ శ్రవణం, వేద పఠనం, కవి సమ్మేళనం, ఉగాది పురస్కారాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తెలుగు సంవత్సరాది ఉగాదిని ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. కస్తూర్బా కళాక్షేత్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తెలుగుదనం ఉట్టిపడేవిధంగా మామిడి తోరణాలతో శోభాలంకరణ చేయాలన్నారు. అలాగే ఆహుతులకు ఉగాది పచ్చడి అందించేందుకు సిద్ధం చేయాలన్నారు. అధికారులందరూ తెలుగు సాంప్రదాయ దుస్తులు తో హాజరై ఉగాది వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

## రోడ్డు భద్రత ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అదనపు ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, మార్చి 28, ప్రభాతవార్త :** రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళుతున్నట్లు అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద, టౌన్ దీశీశి సింధు ప్రియ ఆద్వర్యంలో ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో రోడ్డు భద్రత హెచ్చరిక బోర్డులను, ఫ్లెక్సీలను అడిషనల్ యస్.పి. (అడ్మిన్) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టిదిట్టమైన ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, ద్విచక్ర వాహనలు రాంగ్ రూట్‌లలో వెళ్ళడం, అనధికార పార్కింగ్ లను సహించేది లేదని, ఉల్లంఘించిన వారిపై ఈ చలానా ద్వారా జరిమానాలు విధిస్తున్నట్లు చెప్పారు. నగర జనాభా పెరుగుదల, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వలసలు, వాణిజ్య ప్రాంతం కావడం వలన నిత్యం వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రాకపోకలు, విద్యాసంస్థల కేంద్రంగా ఉండటం తదితర కారణాల వల్ల ట్రాఫిక్ నిర్వహణ అంశం ఒక సవాలుగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రజలనే వాలెంటీర్స్‌గా "ట్రాఫిక్ అంబాసిడర్" అనే వాట్సాప్ గ్రూప్ నెల్లూరు టౌన్ లో నిర్వహించబడుతుందని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కానీ అందుబాటులో ఉన్న పోలీసు సిబ్బంది ప్రజలకు అసౌకర్యం లేకుండా వెంటనే ట్రాఫిక్ నియంత్రిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్, సౌత్ ట్రాఫిక్ సిఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి, ఆర్ఎస్ఐ లు చంద్రమోళి, నాగరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద దూదేకుల కులస్తులకు రంజాన్‌తోఫా వితరణ



**కావలిరూరల్, మార్చి28 ప్రభాతవార్త :** కావలి నూర్‌బాష దూదేకుల సంఘం ఆధ్వర్యంలో కావలి జనతాపేట నార్త్‌నందు షేక్.నన్నెమ్మ గృహమునందు శుక్రవారం 50 మంది నిరుపేద దూదేకుల కులస్తులకు ఐదురకాల రంజాన్ తోఫాను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కావలి నూర్‌బాష సంక్షేమసంఘం అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్.గౌస్‌బాష, కావలి నూర్‌బాష దూదేకుల సంఘం అధ్యక్షులు షేక్.ఖలీం, ఆర్గనైజింగ్ సెక్రటరి షేక్.చాంద్‌బాషలు మాట్లాడారు. గత 5 సంవత్సరాలుగా కావలి పట్టణంలోని నిరుపేద దూదేకుల కులస్తులకు రంజాన్‌తోఫాను పంపిణి చేయడం జరుగుతుందని తెలియచేశారు. అదేవిధంగా ఈ సంవత్సరంకూడా ఐదురకాల రంజాన్‌తోఫాను పంపిణి చేయడం జరిగిందని తెలియచేశారు. రానున్న సంవత్సరం రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని వందమందికి రంజాన్‌తోఫాను పంపిణి చేయడం జరుగుతుందని తెలియచేశారు. నిరుపేద దూదేకుల కులస్తులకు అన్నివిధాలా అండగా ఉంటూ వారికి సహాయసహకారాలు అందచేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి నూర్‌బాష దూదేకుల సంఘం సభ్యులు మీరావలి, అహ్మద్‌బాష, ఖాజాబి, కరిముల్లా, పెంకులఫ్యాక్టరి కరిముల్లా, నాగూర్, కాలేషా, నన్నెమ్మ, నూర్‌బాష దూదేకుల సంఘం సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

## తలసేమియాపీడిత చిన్నారులకు రక్తదాన భరోసా
### విక్రమసింహపురి యూనివర్సిటి బాధ్యులు



**కావలి, మార్చి28 ప్రభాతవార్త :** తలసే మియా పీడిత చిన్నారులకు రెండు, మూడు వారాలకు ఒకసారి రక్తం ఎక్కించవలసిఉందన్న భావనతో కావలి విక్రమసింహపురి యూని వర్సిటి కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహి ంచడం జరిగిందని విక్రమసింహపురి యూని వర్సిటి బాధ్యులు తెలిపారు. శుక్రవారం ఈ యూనివర్సిటిలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శైలజ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ ఎం.సుశీలలు మాట్లాడారు. రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలలకోసం ఈ శిబిరాన్ని నిర్వహించామన్నారు. వేసవికాలంలో రక్తంకొరత ఏర్పడుతున్న దృష్ట్యా తలసేమియాపీడిత చిన్నారుల ప్రాణాలకు భరోసా కల్పించేందుకే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. 24 మంది రక్తదానం చేశారన్నారు. కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని 30 మందికి రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ విక్రమసింహపురి యూనివర్సిటి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, రక్తగ్రూపు నిర్ధారణ కార్యక్రమాలు చేపట్టారు.

## గర్భవతులు వేసవిలో ఆరోగ్యజాగ్రత్తలు తీసుకోవాలి
### డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ బాధ్యులు



**కావలి, మార్చి28 ప్రభాతవార్త:** గర్భవతులు వేసవిలో ఆరోగ్యజాగ్రత్తలు తీసుకుని రక్తహీనతను అధిగమిం చాలని డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ బాధ్యులు తెలిపారు. శుక్రవారం కావలి అరుంధతీ పాలెంలోని 1, 2 బిట్లలోని అంగన్‌వాడి కేంద్రాలలో మహిళలకు, గర్భవతులకు ఆరోగ్యఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సామా జిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డిలు మాట్లాడారు. వేసవి ప్రారంభమైందన్నారు. ఎండతీవ్రత, వడదెబ్బ, వడగాల్పులకు గురికాకుండా చూసుకోవాలన్నారు. ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బతగిలే ప్రమాదముందన్నారు. తప్పనిసరిగా ఎండకు పోవాల్సివస్తే మంచినీటి బాటిల్, గొడుగు, టోపిలాంటివి ఉపయోగించాలన్నారు. డీహైడ్రేషన్ నివారించడానికి రోజుకు 8-10 గ్లాసుల నీరు త్రాగాలన్నారు. దాహం వేసినా, వేయకపోయినా నీరు త్రాగడం అలవాటు చేసుకోవాలన్నారు. వేసవిలో ఎక్కువగా మంచినీరు, మజ్జిగ, గ్లూకోజ్, నిమ్మరసం, కొబ్బరినీరు, ఓఆర్‌ఎస్‌లు తాగాలన్నారు. పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనతను అధిగమించాలని కోరారు. అనంతరం రక్తహీనతను అధిగమించడానికి ఐరన్‌పోలిక్ సిరప్‌ను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళాసంక్షేమ కార్యదర్శి బిందు, అంగన్‌వాడి టీచర్లు విజయలత, విజయకుమారి, గర్భవతులు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన బ్రహ్మదేవం టిడిపి నాయకులు



**ముత్తుకూరు, మార్చి 28, ప్రభాతవార్త :** నూతనంగా ముత్తుకూరు తహశీల్దార్‌గా భాద్యతలు చేపట్టిన స్వప్నను బ్రహ్మదేవం టిడిపి నాయకులు శుక్రవారం కలిశారు. సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, మాజీ ఎంపిపి నందం దీనయ్య, మండల మైనార్టి నాయకులు అలిముత్తు, అత్తిపాటి సురేష్, నాటార్ నాగేంద్ర, తదితర నాయకులు ఆమెను శాలువతో సత్కరించారు. అనంతరం పలు విషయాలపై తహశీల్దార్‌తో చర్చించారు.

## 5 మంది ఎంపిటిసి సస్పెండ్

**విడవలూరు, మార్చి 28, ప్రభాతవార్త :** మండలంలోని రామచంద్రపురం ఆవుల శ్రీనివాసులు,పెద్దపాలెం అక్కయ్య గారి బుజ్జమ్మ, వరిణి వెందోటి భక్తవత్సలయ్య, దంపూరు వంగర భాను ప్రకాష్, అలాగానిపాడు చింతాటి జగన్మోహన్ లను ఆయా గ్రామాల ఎంపీటీసీలను వైకాపా పార్టీ నుండి శుక్రవారం సస్పెండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎంపీటీసీలుగా గెలుపొంది ఇప్పుడు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందున మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రేషన్ డీలర్ వద్ద ఈ కేవైసీ ఏర్పాటు తహసిల్దార్



**కొడవలూరు, విడవలూరు, మార్చి 28, ప్రభాతవార్త:** మండలంలో రేషన్ కార్డ్ దారులు రేషన్ షాపు వద్ద ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉచిత రేషన్ సరుకులు పొందాలంటే ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉన్న రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి ఈ కేవైసీ నమోదు చేసిన ఎడల వచ్చే నెల 1 తేదీన రేషన్ సరుకులు పొందడం జరుగుతుందని తెలిపారు. డీలర్ల వద్ద ఈ కేవైసీ నమోదు ఏర్పాటు చేయడం జరిగింది. రేషన్ కార్డు పొందిన కార్డుదారులు కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు.

## వైసిపి రాష్ట్ర వాలెంటరి విభాగం ప్రధానకార్యదర్శిగా "కుంచల"



**కావలి, మార్చి28 ప్రభాతవార్త :** వైసిపి రాష్ట్ర వాలెంటరి విభాగం ప్రధానకార్యదర్శిగా కుంచల సవీంద్రారెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ కేంద్రకార్యాలయం శుక్రవారం ప్రకటించింది.కావలికి చెందిన కుంచలను వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సిఫారసుమేరకు ఆయనను నియమించారు. ఈ సందర్భంగా కుంచల సవీంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## వేదగర్భ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 6 వ వార్షికోత్సవ వేడుకలు




**సీతారామపురం మార్చి 28 ప్రభాతవార్త :** సీతారామపురంలోని వేదగర్భ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 6 వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్మిన్ డైరక్టర్ కనమర్లపూడి పవన్‌కుమార్ ,ప్రిన్సిఫల్ పి నరేష్ ఆధ్వర్యంలో వేడుకలకు హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇతర ప్రజలందరికి అల్పాహార విందు ఏర్పాటు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలను మరియు పౌరాణిక దేశభక్తిని చాటే స్వాతంత్ర సమరయోధుల వేషదారణలో చిన్నారులు పలు నాటకాలు వేసి చూపరులను అలరించారు. అదే విధంగా డాన్స్ పోటీలు నిర్వహించి విద్యార్థులను ఆహ్లాదపరచారు.ఈ సందర్భంగా పాఠశాల అడ్మిన్ డైరక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతు తమ పాఠశాలలో ద్విగిజయంగా 6 వ వార్షికోత్సవ వేడుకలు జరపడం సంతోషంగా ఉందని వేదగర్భ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.తమ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మౌళిక వసతులను కల్పిస్తామని సీటి వాతావరణంలోని కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందిస్తు న్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాలు కార్యక్రమానికి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**వింజమూరు, మార్చి28, ప్రభాతవార్త :** శ్రీరామనవమిని పురష్కరించుకుని సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిగిరిలో నిర్వహించే కోటి తలంబ్రాలు కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శుక్రవారం సమంసత ఫౌండేషన్ కలిగిరి మండల కన్వీనర్ కదిరి రంగారావు సురేఖ దంపతులు బీజేపీ యువ మోర్చా నాయకులు, మేకపాటి మాల్యాద్రి నాయుడు కోరారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకుని అయోధ్య, భద్రాచలం, ఒంటిమిట్ట, పుణ్యక్షేత్రాలలో జరుగు శ్రీ సీతారాముల కళ్యాణానికి కోటి తలంబ్రాలను అన్ని ప్రాంతాల నుండి పంపుతారు, అందులో భాగంగా తిరుమల తిరుపతి, సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి గోటితో వెలసిన కోటి తలంబ్రాలను కలిగిరి లో వేంచేసియున్న శ్రీ కలిగిరమ్మ దేవస్థానానికి చేరుస్తారు. అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి, వేద పండితుల ఆధ్వర్యంలో శిరస్సు మీద ఉంచుకొని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నుండి రవాణా ద్వారా భద్రాచలం, ఒంటిమిట్ట, అయోధ్యకు తరలిస్తారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం ఆ తలంబ్రాలను, ముత్యాల తలంబ్రాలుగా తిరిగి పంపుతారు. ముత్యాల తలంబ్రాలను అన్ని గ్రామాల రామాయాలకు పంపి గ్రామంలోని వారికి పంపిణీ చేసాతరు. అక్షింతల రూపంలో ఆశీర్వాదాలు అందుకున్న వారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, కలుగుతాయని నమ్మకం, ఇంతటి గొప్ప కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌ని సతీసమేతంగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వింజమూరు, మార్చి28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వింజమూరులోని శనివారం బొమ్మరాజుచెరువు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వేడుకలు నిర్వహించబడునని మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొంటారని తెలిపారు. కావునా ఆవిర్భావ వేడుకలకు మండలంలోని నాయకులందరూ, కార్యకర్తలు అందరూ హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు. అలాగే కార్యక్రమం అనంతరం వింజమూరులోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద గల తెలుగుదేశం పార్టీ జెండా స్తంభం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించబడునని ఆ కార్యక్రమానికి కూడా మండలంలోని తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లష్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలన్నారు.

## మాలకొండ హుండీ ఆదాయం రూ.82.4లక్షలు



**వలేటివారిపాలెం మార్చి 28, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి 14 శనివారాలలో ఆలయ హుండీల ద్వారా రూ.82,44,463ల మేర ఆదాయ సమకూరింది.ఆలయ కమిషనర్‌కె.వి.సాగర్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 30మంది ఆలయ సిబ్బంది హుండీలను లెక్కించారు.కందుకూరు గ్రూపు-2 దేవాలయాల ఈవో రవీంద్రనాథ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.గత డిశంబరు నెలాఖరు నుంచి మార్చి 22వతేదీ వరకు భక్తులు తమ కానుకలను,మొక్కుబడులును,పిడికిటి రూకలును,నిలువుదోపిడిలను స్వామివారికి హుండీలలో సమర్పించారు.ఇవి నిండాయి.దీంతో కొండమీద కళ్యాణమండపంలో వీటిని లెక్కించారు.ఈ నగదుతోపాటు 0.178 గ్రాముల బంగారం,1005 గ్రాముల వెండి, అమెరికా డాలర్స్ 56,ఇంగ్లాండు కరెన్సీ 20 పౌండ్లు,ఓమన్ కరెన్సీ 8 రియాల్,ఓమన్ బైసా 700, నేపాల్ కరెన్సీ రూ.50లు, యూఏఈ కరెన్సీ 200 చొప్పున భక్తులు స్వామి వారికి సమర్పించారు.య ంత్రాలను ఉపయోగించాలి:మాలకొండలో హుండీల లెక్కింపులో గత కొంతకాలంగా సిబ్బందిని ఉపయోగిస్తున్నారు.సుమారు 30మంది ఉదయం నుంచి సాయంకాలం వరకు ఈ లెక్కింపులో పాల్గొంటారు.దీంతో సిబ్బంది వినియోగం అనేది పలు అవకతవకలుకు,అనుమానాలకు,అక్రమాలకు తావిస్తోంది.యంత్రాలను ఉపయోగించకుండా దేవాలయంలో పనిచేసే స్వీపర్లు,అటెండర్లు,వాచ్‌మన్ తదితర 4వ తరగతి సిబ్బందిని ఉపయోగించడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ఆక్షేపిస్తున్నారు.ఆలయంలో సుమారు 37హుండీలు ఉన్నాయి.

## ప్రతిభ కనపరిచిన సింధు



**వలేటివారిపాలెం మార్చి 28, ప్రభాతవార్త :** మండలంలోని పోలినేనిపాలెం యూపీ స్కూలు 5వ తరగతి విద్యార్థిని బి.సింధు ప్రతిభ కనపరిచింది. 2025 ఏడాదికిగానూ నవోదయ పాఠశాలల 6వ తరగతి ప్రవేశపరీక్షలో పాల్గొని సీటు సంపాయించింది.ఈ నేపధ్యం లోప్రధా నోపాధ్యాయిని నిర్మలాదేవి అధ్యక్షతన సదరు విద్యార్థిని అభినందించారు.స్కూలులో జరిగిన కార్యక్రమానికి ఎంఈవో మల్లికార్జున,ఎస్ఎంసీ ఛైర్మన్ పి.వెంకటేశ్వరి,రైతు నేత మాదాల రమణ య్య, విద్యార్థి తల్లిదండ్రులు సింహాద్రి-పుష్పలత తదితరులు హాజరైనారు.ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయుడు గోపాల్‌తోపాటు విద్యార్థి సింధును అభినందించారు.

## వైసిపి రాష్ట్ర రైతువిభాగం సంయుక్త కార్యదర్శిగా "కర్తం"



**కావలి, మార్చి28 ప్రభాతవార్త :** వైసిపి రాష్ట్ర రైతువిభాగం సంయుక్త కార్యదర్శిగా కర్తం సురేంద్రరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ కేంద్రకార్యాలయం శుక్రవారం ప్రకటించింది. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలానికి చెందిన కర్తం సురేంద్రరెడ్డిని రాష్ట్ర రైతువిభాగం సంయుక్త కార్యదర్శిగా వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సిఫారసు మేరకు ఆయనను నియమిం చారు. ఈ పదవికి వన్నెతెస్తానని చెబుతూ ప్రతాప్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు నౌరాజ్**
**- ట్రీస్ ఆధ్వర్యంలో విరువూరు హరిజనవాడలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు**



**పొదలకూరు, మార్చి 28, ప్రభాతవార్త:** మత్తు పదార్థాలకు ఆలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని, అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు నౌరాజ్ అన్నారు.శుక్రవారం మండలంలోని విరువూరు హరిజనవాడలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేకంగా స్థానిక పొదుపు మహిళలు, స్థానికులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నౌరాజ్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటుపడితే చాల కష్టమన్నారు. యువత మత్తు, మాదకద్రవ్యాల వంటివి జోలికి వెళ్లవద్దని వాటికి దూరంగా వుండాలన్నారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి, చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపిందని తెలిపారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, మంచి నడవడికతో డ్రగ్స్ రహిత దేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో విరువూరు మహిళా సంరక్షక కార్యదర్శి సి.హెచ్.వి.రూప, రీసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్, వీఓఏ జయంతి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

**నెల్లూరు క్రైమ్, మార్చి 28, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు రైలు డికోనున్నతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలో రైల్వే ట్రాక్ పై శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... మృతురాలు సుమారు 75 ఏళ్ళ వయసు కలిగి ఉంటుందని, ఘటన స్థలంలో ఎర్రని దుప్పటి, మృతురాలి మెడలో ఎర్రని దారం ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్సై జి మాలకొండయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బట్టేపాటి నరేంద్ర రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కోవూరు నియోజకవర్గ వైసిపి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధిగా నియమితులు అయిన బట్టేపాటి నరేంద్ర రెడ్డి కలిశారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గా బట్టేపాటి నరేంద్ర రెడ్డిని నియమించిన సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపి భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను అదిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మవులూరు శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ వైసీపీ ఇంటలెక్చువల్స్ ఫోర్ విభాగ అధ్యక్షులు కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బిడదవోలు రూప్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు షేక్ షబ్బీర్, దిలీప్, సుమంత్, కిషోర్, విష్ణులు పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా మహమ్మద్ రావూఫ్



**నెల్లూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీలో అంతర్భాగమై పార్టీ బలోపేతకి కృషి చేస్తున్న సోషల్ మీడియా విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా మహమ్మద్ రావూఫ్ ఎంపిక చేశారు. నెల్లూరు నగర ఇంచార్జి ఎమ్మెల్సీ తర్వాత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సూచనల మేరకు ఆయనకి ఈ పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. నామీద నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిలో నియమించినందుకు నాశక్తిమేర పార్టీకి సేవచేస్తానని నామీద వుంచిన నమ్మకాన్ని నులబెట్టుకుంటానని మహమ్మద్ రావూఫ్ తెలిపారు. ఈ సందర్భంగా సిటీ ఇంచార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆదాలను సత్కరించిన బట్టేపాటి



**నెల్లూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకలు ఆదాల ప్రభాకర్ రెడ్డినీ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన సీనియర్ నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. శుక్రవారం నెల్లూరులోని ఆదాల కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డికి శ్రీ సాయిబాబా ప్రతిమను అందజేసి, పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కందుకూరు మాజీ శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డికి సాయిబాబా ప్రతిమను అందజేసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి సాయిబాబా ప్రతిమను అందజేసి సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, కొల్లపూడి శ్రీనివాసులురెడ్డి, పీ. దిలీప్ రెడ్డి, షేక్ షబ్బీర్, తాటి వెంకటరమణరెడ్డి, షేక్ అల్లా బక్షు తదితరులు ఉన్నారు.

## బట్టేపాటికి ఘన సన్మానం



**నెల్లూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డిని వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, యేసునాయుడు, షేక్ మొయిద్దీన్, ఐరెడ్డి సుబ్బారెడ్డి, స్వర్ణ జీవన్ ప్రసాద్, బోయల ఆదిరెడ్డి, షేక్ నవాబ్ జాన్, నాగా శ్రీనివాసులు రెడ్డి, కొండేటి నరసింహారావు, చెరుకూరు మధు, షేక్ సందానిభాష, షేక్ అల్లాబక్షు, బెల్లంకొండ వెంకయ్య తదితరులు ఉన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ట్రై సెకిళ్ళు పంపిణి



**కలువాయి మార్చి 28 ప్రభాతవార్త :** బి.వివిఎస్ఆర్ జడ్‌పి హైస్కూల్ పాఠశాల నందు దివ్యాంగ విద్యార్థులకు ఆలింకో అండ్ సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా అందించిన ట్రైసైకిళ్ళు దివ్యాంగ విద్యార్థులకు ఎంఇఒ -2 శేషగిరిరావు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్ అలీలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు దివ్యాంగులైన విద్యార్థులకు తాము దివ్యాంగులమన్న బావన రాకుండా విద్యాబ్యాసన అదే విధంగా ఫిజియోథెరపిలు చేసి విద్యార్థులు బాగా చదువుకునేలాగా ప్రతిభ చాటేలా చేయాలని సంబందిత ఉపాధ్యాయులకు తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులైన వి.సుబ్రమణ్యం,శశింక్, బ్యాటరీ సైకిల్, అదే విధంగా ఎం.రుత్విన్‌కు హియర్ రింగ్ కిట్లను అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక ఎడ్యుకేషన్ టీచర్ ఏవి ప్రసన్నలక్ష్మీ,ఐవి ఆర్‌టిలు,ఏ బాను ప్రియ,విష్వ,ఉపాధ్యాయులు జి.పెంచల పుల్లయ్య,జి. శైలాజా విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## పన్నుల వసూళ్లకు సహకరించండి



**ఉదయగిరి, మార్చి28, ప్రభాతవార్త ;** ఉదయగిరి మండల పరిధిలోని 17 పంచాయతీ గ్రామాలలో పన్నుల వసూళ్లకు సచివాలయ పంచాయతీ కార్యాలయ సిబ్బంది వేగవంతంగా పనిచేయాలని ఈవోపీఆర్డీ షేక్ కరిముల్లా తెలిపారు. మార్చి31వ తేదీ లోగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను కుళాయి పన్ను వ్యాపార సముదాయాల పన్నులను వెంటనే చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పాత మార్చురీ గది ఆక్రమణ



**ఉదయగిరి, మార్చి28, ప్రభాతవార్త :** నాడు బ్రిటీష్ పాలకులు నిర్మించిన పాత మార్చురీ గది ప్రస్తుతం ఆక్రమణకు గురవుతోంది. స్థానికులే కొందరు పథకం ప్రకారం ఆక్రమించడానికి ఎత్తుగడ వేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒకప్పుడు మార్చురీ పరిసరాల్లో ఇళ్లు నిర్మించు కోవడానికి ప్రజలు భయపడేవారు. ప్రస్తుతం ఊరు పెరిగి స్థలానికి అత్యధిక డిమాండ్ పలకడ ంతో మార్చురీ స్థలం ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన స్థలం కాబట్టి ఏదైనా ప్రభుత్వ వినియోగానికి ఉపయోగించుకోవడం లేక అధికారులే పబ్లిక్ ఆక్షన్ పెట్టి వచ్చిన డబ్బును ఖాజా నాకు జమ చేయటమా చేయాలని లేకపోతే ప్రభుత్వ ఆస్తి అన్య క్రాంతం అయ్యే ప్రమాదం ఉందని స్థాని కులు అంటున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## కలువాయమ్మ తల్లికి విశేష పూజలు



**కలువాయి మార్చి 28 ప్రభాతవార్త :** గ్రామ శక్తి స్వరూఫిణి శ్రీకలువాయమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఉభయకర్తల ఆద్వర్యంలో నిర్వహించే ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.శుక్రవారం కావడంతో పెద్దఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి వీటితోపాటు రాహుకాల పూజలను విశేషంగా నిర్వహించారు.సాయింతం ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెసల రమేష్ రాదిక దంపతులు వారు కుమార్తె హాసిని పుట్టి నరోజు సందర్భంగా ప్రసాదాలు భక్తులకు అందజేశారు.ఈకార్యక్రమంలో వారి చిన్నకుమార్తె కిన్నెర,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

